నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం
24 డిసెంబరు
2023
పేజీలు 8

అమరావతి

గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్


## సమాజ హితాన్ని కాంక్షించేదే

# నాటక రంగం

**సమాచార, పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన వెల్లడి**

**అట్టహాసంగా నంది నాటకోత్సవాలు ప్రారంభం**

**నాటక రంగం సజీవంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష**

**గుంటూరులో నాటక రంగానికి ప్రాధాన్యత**



నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

సమాజ హితాన్ని కాంక్షించే నాటకరంగాన్ని సజీవంగా ఉంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తున్నారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణా తెలిపారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలు 2022 ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర చలన చిత్ర 2లో..





## ఉత్తర ద్వార దర్శనమిచ్చిన నృసింహుడు

**భక్తులతో కిటకిటలాడిన మంగళాద్రి క్షేత్రం**

**బంగారు శంఖంతో తీర్థం పంపిణీ**



# వ్యూహమా.. ప్రతి వ్యూహమా!!

**వైకాపా నిర్ణయాలు నచ్చక టిడిపి మెట్లు తొక్కిన పీకే**

**లోకేష్ ఢిల్లీ పారిపోయాడంటూ గతంలో వైసిపి విమర్శనాస్త్రాలు**

**జగన్ అండ్ కోని కోలుకోలేని దెబ్బ కొట్టిన యువనేత లోకేష్**

**కిలారు రాజేష్‌పై అనేక కేసులు పెట్టిన వైసిపి సర్కార్**

**పీకేని టిడిపి వైపు తిప్పడంలో కీలకపాత్ర పోషించిన కిలారు రాజేష్**

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

వ్యూహం విడుదలకు ముందే ప్రతి వ్యూహం అమలైంది. ఎవరిపై అయితే జగన్ భవిష్యత్తు ఆధారపడి ఉందో అతనే ఇప్పుడు దూరం అయ్యాడు. ప్రశాంత్ కిషోర్ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖంగా వినపడే పేరు. ఓటమితో ఢీలా పడిన వైసిపికి జీవం పోసి చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన వ్యక్తి ప్రశాంత్ కిషోర్. జగన్ అంటే పీకే.. పీకే అంటే జగన్ అంతగా వారి మధ్య అనుబంధం 2లో..

# విజయవాడ అర్బన్‌పై ప్రత్యేక దృష్టి

**85 శాతం పోలింగ్ లక్ష్యంగా వినూత్న స్వీప్ కార్యక్రమాలు**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

నేటి దినపత్రిక సూర్య, ఎన్టీఆర్ బ్యూరో

గత ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలతో పోల్చితే విజయవాడ అర్బన్ నియోజకవర్గాల్లో తక్కువ పోలింగ్ శాతం నమోదైందని, పోలింగ్ శాతం పెంచేందుకు వినూత్న స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) అధికారులకు వివరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024, సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై శుక్రవారం నోవాటెల్‌లో ప్రారంభమైన సమీక్షా సమావేశం శనివారం కొనసాగింది. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ కుమార్ వ్యాస్‌బీ స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ (ఎక్స్‌పెండిచర్) యశ్వీంధ్ర సింగ్‌తో పాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర రావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఆర్-2024 పురోగతి, ఎన్నికల సన్నద్ధతపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు జిల్లా పురోగతిని వివరించారు. ఎస్-ఎస్ఆర్-2024లో భాగంగా ఈ ఏడాది అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 19 వరకు 2లో..





# ఆంధ్రా నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**అత్యుత్తమ క్రీడాకారులను వెలికితీయడమే 'ఆడుదాం ఆంధ్రా' లక్ష్యం**

**లోగో ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి**

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చి.. వారి ప్రతిభకి మరింత పదును పెట్టడం ద్వారా అంతర్జాతీయ వేదికలపై సగర్వంగా నిలబెట్టాలనే సమోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి అంకురార్పణ చేసినట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. తద్వారా మన ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను వెలికితీయడమే ముఖ్యమంత్రి భావనగా ప్రకటించారని చెప్పారు. ఈనెల 26 నుంచి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నేపథ్యంలో దానికి సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన లోగోను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి 2లో..

# మువ్వల సవ్వడితో పులకించిన కూచిపూడి







మొవ్వ మేజర్ న్యూస్: శ్రీ అఖిలభారత కూచిపూడి నాట్య కళామండలి కూచిపూడి వారి ఆధ్వర్యంలో నాట్య క్షేత్రం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి కళావేదికపై భరతముని జయంతోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నాట్యంశాలు మువ్వల సవ్వడితో నాట్య క్షేత్రం కూచిపూడిని పులకింపచేసాయి. తొలుత నృత్య విద్వాన్ సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ వేదాంతం రాదేశ్యాం జ్యోతి ప్రజ్వలన చేసి భారతముని జయంతోత్స వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమతి జయంతి కల్పన శ్రీనివాస్ శిష్యులు చే కూచిపూడి నృత్యం శ్రీమతి సుధా వడ్లమని శిష్యులచే కూచిపూడి నృత్యం దీపక్ బృందం కేరళ వారిచే భరతనాట్యం మోనాలిసా దాస్ శాశ్వత బెహరా భువనేశ్వర్ ఒడిసి డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ కూచిపూడి భక్త ప్రహ్లాద కూచిపూడి యక్షగానం వంటి నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి దుర్భ శ్రీనివాస్ కళా పీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి నాత్యాచార్యులు పసుమర్తి శ్రీనివాస్ శర్మ అఖిలభారత కూచిపూడి నాట్య కళామండలి కార్యదర్శి పసుమర్తి మృత్యుంజయ పసుమర్తి హరినాథ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులను కళాకారులను ఘనంగా సత్కరించారు.

## చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా కైకాల కళామందిర్ ఏర్పాటు



గుడివాడలో కైకాల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా కైకాల కళామందిర్ ఏర్పాటు చేస్తామని ఎంపీ వల్లభనేని బాలచౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. గుడివాడ పాత మున్సిపల్ కార్యాలయం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన నవరస నట సార్వభౌమ స్వర్గీయ కైకాల సత్యానారాయణ విగ్రహావిష్కరణను కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేలు శనివారం నిర్వహించారు. కైకాల సోదరుడు నాగేశ్వరరావు, కుమారులు లక్ష్మీ నారాయణ, వెంటరామారావు ఇతర కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఎమ్మెల్యే నాని,ఎంపీ బాలశౌరి మాట్లాడారు.

కైకాలతో తనకు ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని, కుటుంబ సభ్యులకు తెలియచేశారు. రెండు కోట్ల సిఎస్ఆర్ నిధులతో కైకాల కళామందిరాన్ని పునర్ నిర్మిస్తామని ఎంపీ చెప్పగా, గుడివాడ చరిత్రలో కైకాల పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా కైకాల కళామందిర్ ఏర్పాటు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని, ఎంపీ బాలసౌరిలకు కైకాల సత్యనారాయణ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ ప్రకటనతో కైకాల అభిమానులు, కాపు సేవా సమితి పెద్దలు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారికి వెనిగండ్ల పూజలు





గుడివాడ, మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము పాటిమీద వేంచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు పాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేరుసు చింతయ్య, బొంబాయి శ్రీను ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### సొసైటీ ద్వారా బ్రాహ్మణులకు

# మెరుగైన సేవలు

**డిపాజిట్ల సేకరణలో 30 కోట్ల మైలురాయిని అధిగమించిన ఏపీ బ్రాహ్మణ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ**

**ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ అమ్మా ప్రసాద్**



**విజయవాడ, మేజర్ న్యూస్::** "ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధ సంస్థ" అయిన "ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్" సభ్యుల నుండి డిపాజిట్ల సేకరణలో తొలిసారిగా "30 కోట్ల" మైలురాయిని అధిగమించినట్లు సొసైటీ చైర్మన్ అమ్మా ప్రసాద్ వెల్లడించారు. బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చడంలో, అతి తక్కువ వడ్డీకి ఋణాలు అందచేయటంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో– ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ముందంజలో ఉందన్నారు. ఇప్పటికి 75,005 మంది సభ్యులతో, 16 శాఖలతో కొనసాగుతూ రాష్ట్రం లో అతి పెద్ద ప్రాథమిక పరపతి సంఘంగా సొసైటీ గుర్తింపు సాధించిందని చెప్పారు. సొసైటీ ద్వారా ఇప్పటి వరకు సుమారుగా 95 కోట్ల నికర ఋణాలను బ్రాహ్మణులకు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఇందులో మహిళాసాధికారత కోసం "అరుంధతి" గ్రూపు ఋణ పథకం ద్వారా ఇప్పటికి ఈ సం.లో 893 బ్రాహ్మణ మహిళా గ్రూపులకి (2679 మందికి) ఋణాలు 7.79 కోట్లు, పురుషుల స్వయం ఉపాధికి "వశిష్ట" గ్రూపు ఋణ పథకం ద్వారా 389 గ్రూపులకు (1167 మందికి), ఈ ఏడాది ఋణాలు 3.52 కోట్లు అందించటం జరిగిందని తెలిపారు. ఈ గ్రూప్ ఋణాలు రు.45,000 నుండి మొదలై సకాలంలో చెల్లించిన వారికి రెండవసారి రు.75,000 మూడవసారి రు.1,00,000, నాల్గవసారి, రు.1,50,000, ఐదవసారి రు.2,50,000 మంజూరు చేయటం జరుగుటుందని తెలిపారు. పురోహితులు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు "పురోహిత మిత్ర" పథకం క్రింద నలుగురు పురోహితులు గల ఒక్కొక్క గ్రూపుకి రు. 1,60,000 చొప్పున ఈ ఏడాది 209 గ్రూపులకి (836 మంది పురోహితులకి) 3.34 కోట్ల రూపాయలు ఋణాలు మంజూరు చేయటం జరిగింది. సకాలంలో చెల్లించిన వారికి రెండవసారి రు.3,20,000 చొప్పున 160 గ్రూపులకి (640 మంది పురోహితులకి) 5.12 కోట్ల రూపాయలు ఋణాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. "అర్చకమిత్ర" పథకం ద్వారా అర్చకులకు 0.82 కోట్లు, "సత్యదేవ సేవమిత్ర" పథకం ద్వారా అన్నవరం వ్రత పురోహితులకు 1.08 కోట్లు ఋణాలు మంజూరు చేయటం జరిగింది. బ్రాహ్మణులలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు ఒక్కొక్కరికి రు.2,00,000 చొప్పున ఇప్పటికి సుమారు 264 మందికి 5.23 కోట్ల రూపాయలు "బ్రాహ్మణ బిజినెస్ లోన్" క్రింద మంజూరు చేయటం జరిగిందన్నారు. " ఆచార్య మిత్ర" పథకం ద్వారా ప్రైవేటు టీచర్లకు, "సమాచార మిత్ర" పథకం ద్వారా జర్నలిస్ట్ లకు ఒక్కొక్కరికి రు. 50,000 చొప్పున వ్యక్తిగత ఋణాలు మంజూరు చేయటం జరుగుటుందని, తమ ఆస్తి తనఖాపై "మోర్ట్ గేజి" ఋణాలు సుమారు 70 మందికి రు. 9 కోట్లు మంజూరు చేయటం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ రంగ విభాగాలలో పని చేసే ఉద్యోగులకు "ఎంప్లాయీ పర్సనల్" ఋణాలు ఒక్కొక్కరికి వారి అర్హతపై రు. 10,00,000వరకు 63 మందికి 3.38 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఉన్నత విద్య అభ్యసించేవారికి "విద్యా భారతి" పథకం క్రింద రు. 50 లక్షల వరకు తగిన ఆస్తి తనఖా పై ఋణాలు మంజూరు చేస్తామన్నారు. జగనన్న ఇల్లు మంజురైన బ్రాహ్మణులకు, వారికి ఇళ్ళు కట్టుకోవడానికి రు. 3,00,000వరకు ఋణం మంజూరు చేస్తున్నామని, మధ్య తరగతి బ్రాహ్మణులకు స్థలం, ఇల్లు కొనుగోలు నిమిత్తం ఋణాలు సొసైటీ ద్వారా మంజూరు చేయాలనీ నిర్ణయం తీసుకోవడం జరిగిందలెహ్కొ. సొసైటీ లో ఋణ వసూళ్ళకు "ఈసీఎస్ ఫెసిలిటీని" ఉపయోగించటం ద్వారా 96శాతం పైగా రికవరీ సాధించటం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో సొసైటీ ద్వారా బ్రాహ్మణులకి మరింత మెరుగైన సేవలు అందించటానికి కృషి చేస్తామని, సంస్థ అభివృధికి నూతన ఆలోచనలు ఉంటే మాతో పంచుకోవాలని, రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుని సంస్థని బలోపేతం చేయాలన్నారు. సొసైటీ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ పేరి కామేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సూచనల మేరకు అమలాపురంలో సొసైటీ నూతన శాఖను ఏర్పాటు చేసి ఆ ప్రాంత బ్రాహ్మణుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని, సొసైటీ చైర్మన్ గా పనిచెయ్యటానికి ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





# నారాయణలో ఘనంగా గణిత దినోత్సవం

గుంటూరు, మేజర్‌న్యూస్: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఎస్‌వివిఎన్ కాలనీ నారాయణ ఇటెక్నో స్కూలులో విద్యార్థిని, విద్యార్థులు వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రదర్శనలు శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా గుంటూరు-2 ఏజిఎం శివనాగరాజు, ఆర్ఐ జానకిరాంరెడ్డి, ప్రిన్సిపాల్ కె.లవీనకుమారిలు జ్యోతిప్రజ్వలన చేసి గణిత దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఏజిఎం శివనాగరాజు మాట్లాడుతూ పిల్లల మేథోశక్తిని పెంపొందించేలా ప్రాజెక్టులు చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రదర్శనలో 200 పైగా ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉంచారు. కారక్రమంలో రీజనల్ హెడ్ శ్రీని, ఎల్‌అండ్‌డి టీం రాజేశ్వరి త్రిపాటి, నేహా హారిక, వైస్ ప్రిన్సిపాల్ అలేఖ్య, ఏడి అశోక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నాగార్జున, జీవిత, వెంకాయమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహామా.. ప్రతి వ్యూహామా!!

**మొదటి పేజీ తరువాయి** ఏర్పడింది. కానీ నాలుగున్నర ఏళ్లలో అంతా తారుమాంయ్యింది. జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశాంత్ కిషోర్ కోపానికి కారణమయ్యాయి. అందులో ముఖ్యమైనది చంద్రబాబు అరెస్ట్. తాను వద్దన్నా జగన్ చంద్రబాబుని అరెస్ట్ చేసి తనగొయ్యి తానే తవ్వుకున్నాడనేది పీకే వెర్షన్. దాంతో పాటు కర్ణుడి చావుకి అనేక కారణాలు అన్నట్టు జగన్ తీసుకున్న అనేక ఒంటెద్దు నిర్ణయాలు ప్రశాంత్ కిషోర్ వైసిపికి దూరమవ్వడానికి కారణం అయ్యాయని అంటున్నారు.

చంద్రబాబు అరెస్ట్ సమయంలో లోకేష్ ఢిల్లీలో ఉన్నాడు. అదే సమయంలో వైసిపి లోకేష్‌ను ట్రోల్ చేసి ఢిల్లీ పారిపోయాడంటూ పెద్ద ఎత్తున విరుచుకుపడింది. అయితే లోకేష్ ఎక్కడా హడావిడి పడకుండా ఒక పరిణితి చెందిన నాయకుడిలా వ్యవహరించారు. అనేక రాజకీయ ప్రతి వ్యూహాలు అమలు చేయడానికి ఢిల్లీని వేదికగా వాడుకున్నాడు. జగన్ పట్ల పీకే అసంతృప్తిగా ఉన్నాడనే విషయాన్ని గమనించిన లోకేష్ తన మిత్రుడు కిలారు రాజేష్‌ని అస్త్రంగా ప్రయోగించాడు. అంతా వారు అనుకున్నట్టే జరిగింది. ఢిల్లీలోనే జగన్ పతనానికి నాంది పడింది. ఒక పక్క చంద్రబాబుని జగన్ అరెస్ట్ చేయించాడంటూ వైసిపి సంబరాలు చేసుకుంటున్న సమయంలోనే లోకేష్ 2024 ఎన్నికలు గెలవడానికి కావాల్సిన అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకున్నాడు. కిలారు రాజేష్ చాపకింద నీరులా ప్రశాంత్ కిషోర్‌ని లోకేష్ దగ్గరకి తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. వాస్తవానికి ప్రశాంత్ కిషోర్ చంద్రబాబు అరెస్ట్ అయిన సందర్భం నుండే లోకేష్‌తో కలిసి పనిచేయడం మొదలు పెట్టాడు. నిజం గెలవాలి కార్యక్రమాన్ని డిజైన్ చేసి చంద్రబాబు సతీమణి భువనమ్మని ప్రజల్లోకి తీసుకెళ్లడం, అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టడంలో సూచనలు చేస్తూ వచ్చారని సమాచారం.

# విజయవాడ అర్బన్‌పై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి** ఫారం-6కు సంబంధించి 54,328, ఫారం-7కు సంబంధించి 53,775, ఫారం-8కు సంబంధించి 70,713 మొత్తం 1,78,816 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 97.54 శాతం దరఖాస్తుల పరిష్కారం పూర్తయిందని మిగిలిన వాటిని ఈ నెల 26లోగా పరిష్కరించనున్నట్లు వివరించారు. పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, గత ఎన్నికల నిర్వహణ సమయంలో ఉల్లంఘనలకు సంబంధించి నమోదైన కేసుల స్థితిగతులు, అక్రమంగా మద్యం, డబ్బు తరలింపులను అడ్డుకునేందుకు తీసుకుంటున్న చర్యలు, చెక్‌పోస్టుల ఏర్పాటు, సమస్యాత్మక, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లు, తెలంగాణతో సరిహద్దుల వద్ద తీసుకుంటున్న చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.







# సమాజ హితాన్ని కాంక్షించేదే నాటక రంగం

**మొదటి పేజీ తరువాయి** టీవి, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణమురళీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ టి.వి. థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్, ఎక్స్‌అఫిషియో సెక్రటరీ సమాచార పౌర సంబంధాల శాఖ టి.విజయ్ కుమార్ రెడ్డి, శాసన మండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగమనోహర నాయుడుతో కలసి పాల్గొన్నారు. మొదట స్వాతంత్ర్య సమర యోధులు, కళాకారులు కీ.శే బలిజేపల్లి లక్ష్మీకాంతం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కళలు వినోదంతో పాటు సమాజంలో సంస్కరణలకు దోహదపడుతున్నాయన్నారు. కళాకారులు ఆర్జితం కంటే ఆశయం, సమాజహితం కోసం ప్రదర్శనలు చేస్తుంటారని పేర్కొన్నారు. కళాకారుల జీవన ప్రమాణాలు, వారి ఆశయాలు, తపన పట్ల చిత్తశుద్ధితో వారిని ప్రోత్సహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. నంది నాటకోత్సవాలను కళలకు ప్రాముఖ్యత ఉన్న గుంటూరులో నిర్వహించటంతో పాటు వేదికకు స్వాతంత్ర్య సమరయోధుడు, కళాకారుడు బలిజేపల్లి లక్ష్మీ కాంతం కళాప్రాంగణంగా నామకారణం చేయటంతో పాటు, నగరంలో సంఘ సంస్కర్త పేరుతో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

రాష్ట్ర చలన చిత్ర టీవి, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ అర్హత ఉన్న వారికే నంది అవార్డులు ప్రదానోత్సవం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రపంచంలోనే ఎప్పుడూ లేని విధంగా కళారంగంలో నిష్ణాతులైన 27 మందిని న్యాయ నిర్ణేతలుగా నియమించటం జరిగిందన్నారు. న్యాయ నిర్ణేతలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ కళాకారులకు భరోసా కలిగేలా ఎంపికలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వచ్చే సంవత్సరం నుంచి వీధి నాటికాల నంది బహుమతుల ప్రధానంకు పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. రూ.2 లక్షల పారితోషకం, బహుమతులు కూడా అందిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ టి.వి. థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఎక్స్ అఫిషియో సెక్రటరీ సమాచార పౌరసంబంధాల శాఖ టి. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కళారంగానికి తల్లిలాంటి నాటక రంగాన్ని ప్రోత్సహించాలని, కళారంగంపై ఆధారపడిన పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంది నాటకోత్సవాలను నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కళలకు కాణాచి గుంటూరులో తుది ప్రదర్శనలు ఎర్పాటు చేయాలని ఆదేశించటంతో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నంది నాటకోత్సవాలను 29 వరకు నిర్వహిస్తున్నామన్నారు. నాటకోత్సవాల నిర్వహణకు ఎఫ్‌డీసీతో పాటు జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్, జిల్లా అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు.

జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నంది నాటకోత్సవాలలో భాగంగా అత్యుత్తమమైన 38 నాటకాలను వీక్షించేందుకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి, మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కళాకారుడు బలిజేపల్లి లక్ష్మీకాంతం ప్రాంగణంగా నామకారణం చేసిన ప్రాంగణంలో నందినాటకోత్సవాలను నిర్వహించటం గుంటూరుకు దక్కిన సముచిత గౌరవంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్‌పర్సన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయక కార్పోరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు సజీలా, ఆర్డీవో శ్రీకర్, ఎఫ్‌డీసీ మేనేజరు శేషసాయి, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఆర్జేడీ కిరణ్, రిటైర్డ్ ఆర్జేడి జాన్సన్ పాల్గొన్నారు.





# నారాయణలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

గుంటూరు, మేజర్‌న్యూస్: ఎస్‌వివిఎన్ కాలనీ నారాయణ విద్యాసంస్థల్లో శనివారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులను పంట పొలాలకు తీసుకువెళ్లి నిజ జీవితంలో రైతుల ప్రాముఖ్యత, వారి కష్టం, పంట పండించే విధానాలను తెలియజేశారు. పంట నారు వేసినప్పటి నుంచి చేతిక అందే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధానాలను రైతుల ద్వారా విద్యార్థులకు వివరించారు. పంటలకు ఉపయోగించే వివిధ రకాల పనిముట్లు వాటి ఉపయోగాలను ప్రయోగాత్మకంగా చూపారు. కార్యక్రమంలో గుంటూరు-2 ఏజిఎం డి.శివ నాగరాజు, ప్రిన్సిపాల్ కె.లవీనకుమారి, వైఎస్ ప్రిన్సిపాల్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

**మొదటి పేజీ తరువాయి** మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ద్వారా రాష్ట్రంలో మునుపెన్నడూ జరగని క్రీడా సంబరాలను గ్రామ/వార్డు సచివాలయాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా వేదిక వరకు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదలు కానున్న ఈ క్రీడా సంబరాల ద్వారా విద్యార్థి యువజనులను పెద్ద ఎత్తున క్రీడారంగంలో ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు వెల్లడించారు. క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వారిని పోటీపడేలా తీర్చిదిద్దడం, క్రీడా స్ఫూర్తిని పెపొందించడమే అంతిమ లక్ష్యమని వివరించారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత ఫిట్‌నెస్, చురుకుదనం కోసం క్రీడల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని లేళ్ళ అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. క్రమశిక్షణ, అంకితభావం, క్రీడా స్ఫూర్తి వంటి సాఫ్ట్ స్కిల్స్ నేర్పేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. అంతే కాక ఉద్యోగ ఉపాధి కల్పనకు కూడా క్రీడలు ఉపకరిస్తాయి కనుకనే ఈ అతిపెద్ద క్రీడా పోటీల్లో పాల్గొనాలని కోరుతూ స్వయంగా ప్రభుత్వమే విద్యార్థి, యువజనులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సద్భావనను, ప్రభుత్వ సదుద్దేశాన్ని ప్రతి ఒక్కరూ సవ్యంగా అర్థం చేసుకుని ఆడుదాం ఆంధ్రా క్రీడా మహోత్సవాలను జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, మార్కెట్ బాబు, నవ్యాంధ్ర యమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు రబ్బానీ, మంత్రి మహానంది, వాకా సాంబిరెడ్డి, ఐతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ రోజుకు చేరిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె



పొన్నూరు మేజర్ న్యూస్ : 12వ రోజుకు చేరిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె కార్యక్ర మానికి శనివారం సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్ బాబు అధ్యక్షత వహించగాఏఐ టియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శు లు ఆరేటి రామారావు, పుప్పాల సత్యనారాయణ అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంకనీస వేతనం 26 ఇవ్వాలని, 62 సంవత్సరములకు రిటైర్డ్ సర్వీసుతోపాటు బెనిఫిట్స్ కింద ఐదు లక్షలు ఇచ్చి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ బిల్డింగులకు అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అంగన్వాడీ సమస్యల పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చ రించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రాకముందు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ఇచ్చినటువంటి హామీ ఏమైంది అని ప్రశ్నించారు. తెలంగాణలో వేతనాలు పెంచటంతో పాటు పిఆర్సి గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు కల్పించారని వాటిని ఇక్కడ అమలు చేయాలని అన్నారు. అంగన్వా డీలతో అనేక రకాల పనులు చేయించుకుంటూ జీతం పెం చమని అడిగితే మాదికాదన్నట్లు ప్రభు త్వం వ్యవహరించడం సరికాదన్నారు.సంక్షేమ పథకాలు కూడా అమలు కాకపోవడం తీవ్ర అన్యాయమని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్క రించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసి సమస్యలు పరిష్కారం అయ్యేవర కుసమ్మెకొనసాగిస్తామని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు. అనేక రకాల యాప్లు పెడుతూ అంగన్వాడీలను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్నారని వేధింపులు ఆపాలని అంగన్వాడి బిల్డింగుల తాళాలు పగలగొడుతున్నారని మంత్రిని అడిగితే మేము తాళాలు పగలకొట్టమని ఎవరికీ చెప్పలేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తాళాలు పగలగొట్టిన వారిపై అంగన్వాడీ కేంద్రాల వ్యాఖ్యలు కేసులు పెట్టాలనిపిలుపునిచ్చారు .సమ్మెను రాష్ట్రప్రభుత్వం దొక్కాలని చూస్తుం దన్నారు. అంగన్వాడీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పరశురామయ్య గుంటూరు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన దుగ్గిరాల మండల అభివృద్ధి

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల అభివృద్ధికి 400 కోట్లతో వివిధ పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని చెప్పి మూడేళ్లు దాటిన నేటికీ నాలుగు రూపాయల అభివృద్ధి పనుల ఊసే లేదని మండల ప్రజ లు. గగ్గోలు పెడుతున్నారు. తెనాలి నుండి మంగళగిరి ఫ్లైఓవర్ వరకు రోడ్డు ను నాలుగు లైన్లుగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదం తెలిపా రన్నమాట అటకెక్కిందంటున్నారు .నాలుగు లైన్ల రహదారికి 200 కోట్లు కేటాయించి ముచ్చటగా మూడు సంవత్సరాలయిన నిధులు ఏమైనాయో ఎవరికి ఏరుకో తెలియక ప్రజలు సతమతమవు తున్నారు. నాలుగు లైన్లతో పాటు మండలంలో 18 గ్రామాల కు 70 నుండి 80 కోట్ల రూపాయలతో త్రాగునీటిని అందించేందుకు ప్రణాళికలు పక్కదా రి పట్టడంతో గ్రామాల్లో జలకళ కన్నీరు మున్నీ రుగా విలపిస్తున్నారు. మండలంలో పేదవాళ్లు. అత్యధికంగా ఉన్నారని ,పూట పని.కేళ్లనిదే జానెడు పొట్ట నిండదని పనులు కోసం రోడ్ల వెంబడి పోతే రహదారులు ,రోడ్లు అస్తవ్యస్తంగా మారి ప్రయాణం చేసేందుకు మండల ప్రజలు జంకుతున్నారు. మండలంలోని కాలువలు సిమెంట్ రోడ్లు వేసేం దుకు టెండర్లు కూడా వెనుకడుగు వేసినట్లుగా ప్రజల నోట వెంట విన వస్తుంది. మండలంలోని 18 గ్రామాల ప్రజలకు అనుసంధానంగా ఉన్న దుగ్గిరాలలోని మెయిన్ రోడ్డుపై గుంటలు గుంట లుగా ఏర్పడి బాటసారి నడిచేందుకు అనుకూలం గా లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుగ్గి రాల గ్రామం నుండి ఏ గ్రామంలోకి వెళ్లేందుకు రోడ్డు సక్రమంగా లేక ద్విచక్ర వాహనాల సైతం పలు ఇక్కట్లకు గురవుతున్నారు .తెనాలి విజయ వాడ రోడ్డు చిన్నా. భిన్నం కావడంతో పలుచోట్ల పలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయినప్పటికి రోడ్డు ఆధునీకరణకు నోచుకోకపోవడం విశేషం .రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించే పనిలో పనిగా . రేవెంద్ర.పాడు పల్లె వంతెన దగ్గర నుండి వడ్లపూడి వంతెన వరకు ఇల్లు ఏర్పాటు చేసు కుని నివాసముంటున్న ఇండ్ల ను క్రేన్ సహాయం తో పెకిలించి వేశారే కానీ రోడ్డును వేయటం మరిచి అభివృద్ధిని చేయడం మాత్రం కలగా మిగి ల్చారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .అదేవిధంగా రోడ్లు పైనే టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ ని పార్కింగ్ చేయడంతో ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లకు తిప్పలు తప్పడం లేదంటూ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రోడ్డుపై రెండు వాహ నాలు ఎదురుపడితే ప్రక్కకు వెళ్లే మార్గం లేదని, డ్రైవర్ల వాపోతున్నప్పటికీ రోడ్డును ఆక్రమించుకుని కట్టడాలు భవనాలు నిర్మించి నప్పటికి రోడ్డును వెడల్పు చేసే అవకాశం' కల' గానే అటకెక్కింద నే మాట పదేపదే విన వస్తుంది. నిధులు విడుదల అయినాయనే మాట వినబడటం మినహా. మండల అభివృద్ధికి నోచుకోక ఎక్కడ సమస్యలు ఎక్కడకక్కడే తిష్ట వేసి పరిష్కారం కాక ప్రజలు ఎదురుచూస్తూ చూస్తూ నాలుగున్నర ఏళ్లు పూర్తయినప్పటికీ . మండల అభివృద్ధి నెరవేరే క ల అటకెక్కిందంటూ మండల ప్రజల నోట వెంట పదేపదే వినిపిస్తుంది.

# రాజకీయంగా వేగంగా పావులు కదుపుతున్న నారా లోకేష్



మంగళగిరి, మేజర్ న్యూస్: యువగళం జైత్ర యాత్ర నవశకానికి నాంది పలికింది. టిడిపి యువనేత నారా లోకేష్ తన పాదయాత్రతో రాష్ట్రం లో రగిలించిన ప్రజాచైతన్యం వైకాపాలో ప్రకంప నలు సృష్టిస్తోంది. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కీలక వైకాపా నేతలు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో వైకాపా నేతలైన గుంటూరు జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు సంకా బాలాజీ గుప్తా, మంగళగిరి మాజీ కౌన్సిలర్ మంద్రు రమా దేవి-మంద్రు రాము, మంగళగిరి వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘం అధ్యక్షులు పెండెం శివరామ కృష్ణ (సిటీ కేబుల్) లు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. త్వరలో ఏర్పడబోయే ప్రజాప్రభుత్వంలో అన్నివర్గాలకి మేలు జరుగు తుందని, రాష్ట్రాభివృద్ధి-ప్రజాసంక్షేమం కోసం అంతా కలిసి పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహా రాల సమన్వయకర్త నందం అబద్ధ య్య, పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షుడు తోట పార్థసారథి, రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, ఎల్ ఎన్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు తదితరులు ఉన్నారు. మంగళగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలకు కీలకంగా మారిన రాజధాని అమరావతిలో ప్రధానమైన మం గళగిరి నియోజవర్గంలో జరుగుతున్న పరిణమాలు ఊహించని విధంగా మలుపులు తిరుగుతున్నాయి. టిడిపి నుండి వీడి వైకాపా లోచేరిన గంజి చిరంజీవి కి ఇటీవల వైకాపా నియోజకవర్గ సమ న్వకర్తగా భాధ్యతలు అప్పగించారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆళ్ల రామకృష్ణారెడ్డి కి స్వపక్షం నుండే తీవ్రస్థాయిలో వ్యతిరేకత పెల్లుబికటంతో రెండు నెలల క్రితమే ఆధిష్టానం తప్పించే ప్రయత్నం చేసింది. ముందుగానే పసిగట్టిన ఆర్కే ఇటీవల ఎమ్మెల్యే పదవికి, పార్టీకీ రాజీనామా చేసి షాక్ ఇచ్చారు. ఓడిన చోటే గెలవాలనే తపనతో మంగళగిరి నియోజకవర్గంపై పట్టు సాధించి రానున్న ఎన్నికలలో బరిలోకి ఎవరొచ్చిన ఓటమి తప్పదనే సంకేతాలు తీసుకువచ్చారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గంలో బలమైన పునాదులు వేసుకున్న లోకేష్ భారీ మోజార్టీతో గెలిచే దిశగా అడుగులు వేస్తున్నారు. యువగళం పాదయాత్ర పూర్తి చేసుకుని వచ్చిన లోకేష్ మంగళగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. రాను న్నకాలంలో మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి లోకి భారీగా చేరికలు ఉంటాయని విశ్వాసనీయ సమాచారం. ఇప్పటికే వైకాపా కంచుకోట తాడేపల్లి పట్టణ రూరల్ లో వైకాపా బలం సన్నగిల్లుతుంది. కాపు సంఘం రాష్ట్ర నాయకులు తోట సాంబ శివరావు, మాజీ కౌన్సిలర్లు కేళి వెంకటేశ్వరరావు, కాటాబత్తుని నిర్మల తదితరులు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. కీలకమైన ప్రజాధరణ కలిగిన వైకాపా ద్వితీయ శ్రేణి నాయకత్వం టిడిపి గూటికి చేరారు. ఆర్కే రాజీనామా తో నిరసించిన అను చరగణం మిన్నకుండిపోగా, కొంత మంది గంజి బాట పట్టారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో టిడిపి జనసేన పొత్తు, ప్రభుత్వ వ్యతిరేకత నేపధ్యం లో దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లిలో కీలకమైన వైకాపా నేతలు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే నారా లోకేష్ తో మంతనాలు జరిపిన వైకాపా కీలక నేతలు త్వరితగతిన టిడిపి గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా డొక్కా ప్రత్యేక పూజలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వెంకట పాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు గుంటూరు పార్లమెంటరీ వైసీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్య వర ప్రసాద్ శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొని దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలను వీక్షించారు, ప్రత్యేక పూజలు అనం తరం, భక్తులకు అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కోలా ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు సొసైటీ అధ్యక్షుడు నాయుడు నాగేశ్వరరావు భోగినేని అప్పారావు గాదె నాగేశ్వరరావు కంతేటి వెంకటేశ్వర్లు సుంకర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల గొంతు కూడా నొక్కుతారా?

తుళ్లూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రాజధానిపై అమరావతి రైతులను, విశాఖ ఉక్కుపై కార్మికులను, ప్రత్యేక హోదాపై మేధావులను, ఇసుకపై భవన నిర్మాణ కార్మికులను, జాబ్ కాలెండర్ పై నిరుద్యోగులను, జీతాలపై ఉద్యోగులను, మద్యం ధరలపై మద్యం ప్రియులను, హత్యలు, అత్యాచారాలు, మూత్ర విసర్జనలపై దళితుల ఉద్యమాలను అణిచివేస్తున్నట్టుగా ప్రభుత్వం ఆఖరికి అంగన్వాడీ టీచర్ల, ఆయాల గొంతు కూడా నొక్కుతారా? అంటూ అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. 12 రోజులుగా రాష్ట్రంలో అంగన్వాడీలు ఆందోళనలు చేస్తుంటే, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని చెప్పారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోగా, అంగన్వాడి కార్యాలయాల తలుపులు, తాళాలు పగులగొట్టి వాలంటీర్లను పెట్టి రెచ్చగొడుతుందన్నారు. పాదయాత్రలలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అంగన్వాడీలు అడుగుతున్నారే కానీ, గొంతెమ్మ కోరికలు ఏమీ లేవన్నారు. అరకొర వేతనాల అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా పరిగణించి వారికి సంక్షేమ పథకాలను కూడా దూరం చేసిన విషయం తెలియదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు నాలుగు లక్షల కుటుంబాలు కలిగిన అంగ న్వాడీల ఆందోళనలపై అణచివేతలను ప్రయోగించటం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. వెంటనే మంత్రివర్గం సమస్యకు న్యాయమైన పరిష్కారం కనుగొనాలని బాలకోటయ్య ప్రభుత్వానికి హితవు పలికారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను. వెంటనే చెల్లించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుం టూరు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లా డుతూ ప్రభుత్వ ఉద్యోగులకు గత 7 నెలలుగా పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ బకాయిలను, రెండు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను, గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను, తక్షణమే చెల్లించాలన్నారు గత సంవత్సరము నుండి పెండింగ్ లో ఉన్న ఏ పి జి ఎల్ ఐ బిల్లులను, అలాగే పెండింగ్ లో ఉన్న ఎరియర్ బిల్లులను ఇవ్వాలని కోరారు. ఈ బిల్లులను తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు క్రిస్మస్ కానుకగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారుఉద్యోగుల బకాయిలను చెల్లించి ఉద్యోగుల సంక్షేమం కూడాచూడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి కేవీఎస్ శివారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కోటాసాహెబ్ నగర శాఖ అధ్యక్షులు వై. నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శి కె. రవికుమార్, నగరశాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల మండలంలో ముక్కోటి ఏకాదశి కి. ఆలయాల వద్ద పోటెత్తిన భక్తులు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలో ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకుని శనివారం ఆలయాలు వద్ద భక్తులు పోటెత్తారు .మార్గశిర శుద్ధ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ఉన్న ఉత్తర ద్వారా దర్శనాన్ని భక్తులకు కల్పించారు. భక్తులు ఆలయాల వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఉత్తర ద్వారా దర్శనాన్ని పొందారు .ఆలయ అర్చకులు స్వామివారికి ఉదయాన్నే సుప్రభాత సేవ ,పంచామృత స్థాపన ,అభిషేకాలు ,అర్చనలు నిర్వహించారు .తదుపరి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిం.చారు. మండలంలోని దుగ్గిరాల ,ఈమని, రేవేంద్రపాడు, పేద కొండూరు గొడవర్రు ,పేరు గల పూడి పెదపాలెం. చిలువూరు తుమ్మపూడి, మంచికలపూడి తదితర గ్రామాల్లోని ఆలయాల వద్ద తెల్లవారుజాము నుండి భక్తులు, మహిళలు .భక్తులు పోటెత్తడం.తో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాలు వద్ద. ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.మహిళలు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# 175 నియోజకవర్గాలలో విశ్వబ్రాహ్మణులు పోటీ : కడియాల సుబ్బారావు



గుంటూరు సిటీ (మేజర్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గుంటూరులోని శనివారం విశ్వబ్రాహ్మణ సమాజ మందిరంలో సంఘ మాజీ జిల్లా అధ్యక్షులు చిలకపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం, రాజకీయ చైతన్య సదస్సు జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు.. డాక్టర్ చేపూరి రామస్వామి హాజరయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా కడియాల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకొంటూ సంఘం తీర్మానం చేసింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్దు చిరంజీవా చారిని ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చేపూరి రామస్వామి మాట్లాడుతూ... దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్నప్పటికీ రాష్ట్ర జనాభాలో 11 లక్షల మంది ఉన్నగా ఉన్న విశ్వబ్రాహ్మణులకు ఏ రాజకీయ పార్టీ రాజకీయ రంగాలలో సరైన ప్రాధాన్యతను ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మమ్ములను కేవలం ఓటర్లుగానే గుర్తించారు గానీ.. చట్టసభలలో ప్రాధాన్యతను కల్పించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గెలుస్తామని పోటీ చేయట్లేదు గాని.. మా రాజకీయ ప్రవేశం కొన్ని రాజకీయ పార్టీలకు వెన్నులో వణుకు పుట్టిస్తుంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో నూతన కమిటీలను ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. భవిష్యత్తు ప్రణాళిక కొరకు ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి.. వచ్చేయాడాది జనవరిలో.. గుంటూరులో 10 లక్షల మంది విశ్వబ్రాహ్మణుల చేత.. విశ్వబ్రాహ్మణ రాజకీయ భేరి సభను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మమ్ములను మనుషులుగా గుర్తించి ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తే.. ఆ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఎన్నిక లలో విజయం సాధించేందుకు విశ్వబ్రాహ్మణులు శక్తి వంచన లేకుండా కష్టపడి పని చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇప్పటివరకు గడప దాటని విశ్వబ్రాహ్మణ మహిళలు.. సంగిటితమై.. రాజకీయ హక్కులు సాధించుకునే దిశగా.. మన సత్తానం సాటే టదుకు గడప దాటి వీధిలోకి వచ్చి.. రాజకీయ శంఖారావాన్ని పూరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అడుక్కుంటే.. ముష్టిలా.. గుద్దో గొప్పో నామినేటెడ్ పదవులకుపరిమితం చేశారు . కొందరు జాతి ద్రోహులు కుల నాయకుల ముసుగులో విశ్వబ్రాములకు అన్యాయం చేస్తూ బబ్బం గలుపుకుంటూ వస్తున్నారన్నారు. ఇకనుండి ఇలాంటి రాజకీయ చిల్లర నాయకులను తరిమి కొట్టే సమయం ఆసన్నమైందన్నారు. త్వరలో గుంటూరు జిల్లా నూతన కమిటీలను వేసి జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు నీటి నుండి కార్యరూప దాల్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ప్రసాద్, చిలకపాటి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ కార్యాలయం వద్ద కొనసాగుతున్న అంగన్వాడి ఆయాల నిరవధిక సమ్మె



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు సమ్మె శనివారం నాటికి 12 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఒంటి కాలు పై నిలబడి తమ నిరసన తెలియజేశారు .మండల సిఐటియు ఉపాధ్యక్షులు జెట్టి బాలరాజు, నియోజకవర్గం సిపిఐ నాయకులు యార్లగడ్డ శివయ్యలు మద్దతు తెలియ. జేసీ . ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ యువశక్తితోనే సాధ్యం : కే.ప్రసాద్



చేబ్రోలు, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే యువశక్తిలో వచ్చే మార్పుతోనే సాధ్యమవుతుందని తెనాలి డివిజన్ ఆర్టీవో కే.ప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "రహదారి భద్రత – జీవితానికే రక్ష" అనే అంశంపై విద్యార్థులకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెనాలి డివిజన్ ఆర్టీవో కే.ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, అయితే రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోయేవారిలో ఎక్కవ మంది యువతే ఉన్నారని పేర్కొన్నారు. యువత ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు గుండెకోత మిగల్చరాదన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, ఏ ఒక్కరూ కూడా రోడ్డు ప్రమాదాల్లో మరణించకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాలుగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పదేపదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ యువత పెడచెవిన వేస్తున్నారన్నారు. వీటితో పాటు యువత వారి స్నేహితులు తీసుకువచ్చే వివిధ రకాల డిజైన్ల వాహనాలను చూసి కూడా ప్రభావితమవుతున్నారన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన తెనాలి డివిజన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే.రాఘవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరా లను చేయకూడదన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరి దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సురెన్స్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్‌లు ఉం చుకుని హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమ త్తతోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థు లు, వర్సిటీ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో కబాడీ ఆడుతున్న ప్రభుత్వం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : ఆంధ్రప్రదేశ్లో కాళీ పోస్టులు భర్తీ చేయాలని జాబ్ క్యాలెండరు విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ "అడుగుదాం ఆంధ్ర ఇది ఉద్యోగాల వేట నిరుద్యోగుల మాట" పేరుతో తెలుగుయువత,జనసేన యువజన విభాగం, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో గుంటూరు లోని బృందావన్ గార్డెన్స్ లో శనివారం కబడి పోటీలు నిర్వహించి "జాబులెక్కడ జగన్, ఆడుదాం సరే ఉద్యోగాలెక్కడ అని వివిధ రకాలలో కూత పెడుతూ కబాడీ ఆడుతూ నిరసన చేసారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆడుతుంది ఆడుదాం ఆంధ్ర కాదు ఎపి యువత జీవితాలతో కబాడీ ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు .26వ తేదీన ఒకపక్క ఇంటర్ విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతుంటే మరోపక్క రెండు నెలలలో టెన్త్ పరీక్షలు డిగ్రీ సెమిస్టరు పరీక్షలు జరుగుతుంటే ఇప్పుడు ఆటలపోటీలు పెట్టడం ఎందుకని రాష్ట్రంలో యువతకు కావాల్సింది ఉద్యోగ ఉపాధి అవకాశాలే కానీ నాలుగేళ్లు గా పెట్టని లేని ఎన్నికలకోసం జగన్ పెడుతున్న ఆట లు కాదని కనీసం ఈ జనవరి ఒకటో తేదికైనా జాబులున్న జాబు క్యాలెండరు విడుదల చెయ్యాలని యుద్ధ ప్రాతిపదికన కాళీ పోస్టులో భర్తీ చేయాల న్నారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి మాట్లాడుతూ జగన్ ఆడుదాం ఆంధ్రా అం టూ మరో కొత్త నాటకానికి తెరతీసాడు... రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చిన జగన్ రెడ్డి తాగుబోతోళ్లని 25 సంవత్సరాలు తాకట్టు పెట్టినట్లు ఆటగాళ్లని కూడా తనఖా పెడతాడెమో? నాలుగున్నరేళ్లుగా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న జగన్ రెడ్డికి ఇంకా తృప్తి కలగలేదేమో... నిజంగా క్రీడాకారులపై ప్రేమ ఉంటే శిథిలావస్థకు చేరిన క్రీడా మైదానాలను ఎందుకు పట్టించుకోలేదు... క్రీడాకారుల కోసం నిధులు ఎందుకు కేటాయించలేదు... ఇదంతా ఎన్నికల డ్రామా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షైక్. వలి లు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ముఖ్యమంత్రి నేడు ఆడుదాం ఆంధ్ర అని పేరుతో కోట్ల రూపాయలను వృధా చేస్తూ నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఈ తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య జనసేన యువజన నాయకుల చామర్తి ఆనంద్ సాగర్ ,డొంకేన మురళి కృష్ణ ,బందెల నవీన్ బాబు,ఆళ్ల బండారు రవీంద్ర,తిరుమల శెట్టి కిట్టు,తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్,అధికార ప్రతినిధి షేక్ షకూర్, కార్యనిర్వాహ కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, కార్యదర్శి మాచవరపు దాసు, ఎన్ఏయు ఐ జిల్లా నాయకులు తిరుమల రావు,ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శశి, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సయ్యాద్ ఇమ్రాన్,ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, గుంటూరు తూర్పు ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్, తెలుగుయువత నాయకులు చిక్కాల శివ రామకృష్ణ, సింగు నాగమల్లేశ్వరావు, బుల్లా కుమార్ బాబు, చింతా వినోద్, సాంబశివరావు, శొంఠినేని అనిల్, టిడిపి నాయకులు షేక్ సుభాని, కొల్లి నాగుల్, ప్రసాద్, శంకర రావు మరియు తెలుగుయువత జనసేన యువత పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

# భక్తులకు మజ్జిగ ప్రసాదం పంపిణీ



మంగళగిరి, మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి శంకు తీర్థం, స్వామి వారి దర్శనమునకు వచ్చిన భక్తులందరికీ విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, బీసీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ సభ్యులు పారేపల్లి మహేష్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్, మాట్లాడుతూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల స్వామివారి దర్శనానికి ఎక్కువ సమయం పడుతుందని మార్గమధ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లో వచ్చే భక్తులకు మజ్జిగ ప్రసాదాన్ని విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు చెంచు రెడ్డి, ఆలా శివాజీ, తిరువీధుల కిరణ్, గొడ్డెలా గల జయలక్ష్మి, ప్రసాదు కాటూరి శ్యామ్, పామర్తి ప్రజ్వల్ మరియు ట్రస్ట్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పరమత సహనానికి ప్రతీక ఏసుక్రీస్తు జననం

## ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి



**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో పరమత సహనానికి ప్రతీకయైన ఏసుక్రీస్తు జననం "క్రిస్మస్' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండుగ అని, క్రిస్టియన్ మతపరమైన పండుగల కేలండర్ కి క్రిస్మస్ కేంద్రం లాంటిదన్నారు. చారిత్రకంగా 12 రోజుల పాటు ఉండే పండుగ చేరుకుంటాయి. రోజులు చివరి రోజు రాత్రి ఇవి తారాస్థాయికి మానవ జీవితంలో ఆనందమయమైన రోజులు, బాధామయమైన రోజులున్నాయి. ప్రతి ఒక్కరు ఏసు ప్రార్ధనలలో స్వస్థత పొందుతూ జీవితాన్ని సార్ధకత చేకూర్చుకుంటున్నారు. సాత్వికులు, కనికరముగలవారు హృదయశుద్ధి గలవారు, నీతి కొరకు నిలబడు వారు ధన్యులు. ఎన్నో మానవ జీవిత విలువలు తెలియజేస్తూ బైబిల్ పవిత్ర గ్రంధంగా గౌరవిస్తూ, ప్రార్ధనలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు క్రిస్మస్ వేడుకలలో క్రిస్టింగల్ అనే కొవ్వొత్తి వెలిగించడం, నాటక ప్రదర్శనలు, గీతాలాపనలు, క్రిస్మస్ చెట్టు, వంటి వాటితో అలంకరించి ప్రదర్శన, శాంతా క్లాజ్ వేషధారణ, నృత్య ప్రదర్శనలు, పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ లో పాల్గొని ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఏ.జియయ్ మురళి కృష్ణగారు, ఆర్ ఐ.జె.రాజేష్ బాబు, అకడమిక్ డీన్ ఆర్ రవిబాబు, ఇంచార్జీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి అందరికి కిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.




# క్రీస్తు చూపించిన ప్రేమ మార్గాన్ని మనం అనుసరించాలి

## జడ్పీటీసీ మందా జక్రి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మాదుగుల రాం కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మందా జక్రి మాట్లాడుతూ ఏసుక్రీస్తు వారు మనవలోకానికి పాపులను రక్షించడానికి వచ్చాడని మానవ పాపాలను క్షమించడానికి శాప విమోచనను కల్గించడానికి సిలువలో తన రక్తాన్ని పెట్టి మనలను రక్షించడానికి ఈ భూలోకం వచ్చినాడని ఆయన మానవజాతి మొత్తానికి దేవుడని ఆయన చూపించినటువంటి ప్రేమ మార్గాన్ని మనందరం అనుసరించాలని, ఒకరి పట్ల ఒకరు ప్రేమతత్వం కలిగి ఉండాలని సహోదర ఐక్యత భావం కలిగి ఉండాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రేస్ మినిస్ట్రీస్ ఫౌండర్ ఏలీషా మాట్లాడుతూ.. క్రీస్తు ఈ లోకానికి ఎందుకు రావలసి వచ్చిందో తెలియజేస్తూ మానవులందరు ఒకరి కొకరు ప్రేమ, శాంతి, సమానత్వం, సౌభ్రాతత్వం, క్షమా గుణాన్నని కల్గి ఉండాలని తెలియజేస్తూ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారుఈ సందర్భంగా అధికారులు అందరూ కలిసి క్రిస్మస్ కేక్ ని కట్ చేసి అందరికీ స్వీట్స్ ను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మైలవరం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస రావు,ఏవో రామకుమార్ హార్టీ కల్చర్ ఆఫీసర్ నీలిమ,ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఎండిఓ అనురాధ, ఎమ్మార్వో రోహిణి గ్రేస్ చర్చి మినిస్ట్రీస్ ఫౌండర్ ఎలీషా, ఆఫీస్ స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యానికేతన్‌లో సెమీక్రిస్‌మస్ వేడుకలు అంబరాన్ని అంటాయి. 25వ తేది క్రిస్‌మస్‌ను పురస్కరించుకుని శనివారం విద్యానికేతన్ టాలెంట్ హై స్కూల్ ఆవరణలో విద్యా సంస్థల డైరెక్టర్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ ఆద్వర్యంలో సెమీ క్రిస్‌మస్ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. క్రీస్తు బోధనలు నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని దయ, ప్రేమ, క్షమాగుణంతో నడుచుకోవాలని పాపుల రక్షణకై క్రీస్తు జన్మించారని, క్రీస్తు పుట్టిన వేడుకలను సెమీ క్రిస్‌మస్ రూపంలో జరుపుకోవడం ఆనాదిగా వస్తున్న ఆచారం అన్నారు.

నేటి యువతకు క్రీస్తు చూపిన మార్గం ఆదర్శనీయం అని లంకమ్మ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మేరీ, క్రీస్‌మస్ తాత, ఏసుప్రభు, అల్లా, ఈశ్వర వంటి వేషదారణలలో చిన్నారులు ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు బోదనలు ఆలపిస్తూ చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు బి లంకేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం పాల్గోనగా విద్యార్ధిని విద్యార్థులు ఆటపాటలతో సెమీ క్రిస్‌మస్ సెలబ్రేషన్‌ను ఉత్సాహంగా జరుపుకున్నారు. శ్రీ శారదా యు.పి స్కూల్ కరస్పాండెంట్ ఎన్.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆద్వర్యంలో సెమీ క్రిస్‌మస్ వేడుకలు నిర్వహించి కేక్‌లు కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచి క్రీస్తు పుట్టుకను వివరించారు.



## నారాయణ హైస్కూల్లో ఘనంగా సెమీ క్రిస్టమస్, రైతు దినోత్సవ వేడుకలు



**గన్నవరం, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** గన్నవరం విద్యానగర్ నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సెమీ క్రిస్టమస్, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంతక్లాజ్ డ్రసులు ధరించి క్రిస్టమస్ ఆట పాటలతో సందడి చేశారు అలరించారు.. రైతు దినోత్సవ పురస్కరించుకుని పలువురు రైతులను ఘనంగా సత్కారించారు ఈ సంద్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయలు షేక్ మస్తాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్య క్రమాలు విద్యార్థులు పాల్గోన్నాలని సూచించారు. వాటిద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనా త్మక ప్రతీభను వెలుగులోకి వస్తాయని తెలిపారు. మన అందరికి అహారాన్ని అందించే రైతు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిన్న గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలురకాల గణిత ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ భాషా, వైస్ ప్రిన్సిపల్ ఎ. శిరీష, జోనల్ కోఆర్డినేటర్ లియోని, ఆర్.ఐ.సత్తి రెడ్డి, ఏజియం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేట శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఆహ్లాదకరంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ గుత్తా ప్రదీప్ మాట్లాడుతూ క్రీస్తు సందేశం యావత్ ప్రపంచానికి శాంతి మార్గమన్నారు. పిల్లలు వివిధ వేషధారణలతో శాంతా క్లాస్ తాత లాగా, ఏంజెల్స్ గెటప్స్‌లో సరదాగా ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. పశువుల పాకలో యేసు జననం అనే నాటికను విద్యార్థులు ప్రద ర్శించి తల్లి దండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీ మురళీకృష్ణ, ఆర్ఐ వినోద్, వైస్‌ప్రిన్సిపల్ వరుణ్‌డిన్ రవికుమార్ పాల్గొన్నారు.

## గంగినేని పాలెంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**జి కొండూర్ మేజర్ న్యూస్:** ఏసు లోక రక్షకుడు అని శాంతి దయ ప్రేమ కలిగి ఆదర్శ వంతుడయ్యాడని గంగినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవి రామకృష్ణ అన్నారు. శనివారం సెమీ క్రిస్మస్‌ను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మతాలు సమానమైనవని అందరూ బోధించేది ఒకటేనని ప్రతి ఒక్కరూ ప్రేమ దయ కలిగి ఉండాలని ఈ క్రిస్మస్ అందరికీ సుఖశాంతులు కలిగి ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఆయన కేకును కట్ చేసి అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరా నాగరాజు రేఖ రమాదేవి రూప అమిర్ భాష జాన్ బాషా వెంకటేశ్వరరావు సునీత లత రమా తదితరులు పాల్గొన్నారు.

## ఆకులు, గడ్డి తిని బతకమంటావా అంటూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



**గన్నవరం, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** వేతనాలు పెంచకుంటే ఆకులు, గడ్డి తిని పథకాల్సిన పరిస్థితి వస్తుందంటూ అంగన్వాడీలు శనివారం గన్నవరంలో ఆకులు, గడ్డి తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. 400 మంది కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, రామరాజు, బేతా శ్రీనివాసరావు, అంగన్వాడి సంఘం నాయకులు కనకదుర్గ, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గోద్రెజ్ ఆగ్రోవెట్ కిసాన్ సే హమ్ హై సత్కారం

**విజయవాడ మేజర్ న్యూస్ :** కిసాన్ దివాస్ సందర్భంగా, భారతదేశంలోని అతిపెద్ద విభిన్న వ్యవసాయ వ్యాపారాలలో ఒకటైన గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ భారతీయ రైతులకు కృతజ్ఞతలు తెలుపుతూ బ్రాండ్ ఫిల్మ్‌ను విడుదల చేసింది. కిసాన్ సే హమ్ హై పేరుతో రూపొందిన ఈ చిత్రం దేశానికి ఆహారం అందించడంలో మన రైతులు పోషిస్తున్న సమగ్ర పాత్రను గుర్తించడానికి హృదయపూర్వక నివాళిగా నిలుస్తుంది. క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో పాటు గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అసోసియేటెడ్ కంపెనీలలో కార్పొరేట్ బ్రాండ్, కమ్యూనికేషన్స్ బృందం ఈ చిత్రాన్ని రూపొందించింది. భారతీయ రైతుల పట్ల ప్రేమ, వ్యవసాయ కుటుంబాలను ఉద్ధరించడానికి గోద్రెజ్ అగ్రోవెట్ కలిగి ఉన్న ప్రతిజ్ఞను ఈ చిత్రం ప్రదర్శిస్తుంది.

## ప్లేట్లు మోగిస్తూ అంగన్వాడీ వర్కర్స్ నిరసన



**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్స్ కు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నందిగామలో ప్లేట్లు మ్రోగిస్తూ నిరసన తెలియజేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అటెండర్లకు ఇచ్చే జీతం లో సగం జీతం కూడా అంగన్వాడీ వర్కర్స్‌కు ఇవ్వడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్స్ పోరాటం మరింత ఉధృతం చేసి సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, వేల్పుల ఏసోబు,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొల్లి సరళ, సుజాత, మహాలక్ష్మీ, లక్ష్మీ,వేణు, వెంకట్రావమ్మ,రాణి తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మాజీ కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వర రావు సంఘీభావం తెలిపారు.

## డిసెంబర్ 26 ఆడుదాం ఆంధ్ర ప్రారంభం




**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆడుదాం ఆంధ్ర డిసెంబర్ 26 ప్రారంభం అవుతుందని కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం తెలిపారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల క్రీడాకారులు, సచివాలయాల క్రీడాకారులు, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆడుదాం ఆంధ్ర పోటీలను జయప్రదం చేయాలని నందిగామ పట్టణ పురవీధుల్లో, నందిగామ మున్సిపల్ కమిషనర్, జయరాం ఆధ్వర్యంలో, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు క్రీడాకారుల సమక్షంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని నందిగామ పరిసర ప్రాంత క్రీడాకారులందరూ పాల్గొని ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కమిషనర్ కోరారు.

## కృష్ణా నదిలో వ్యక్తి గల్లంతు

### యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

### మధ్యాహ్నం కల్లా మృతదేహాన్ని వెలికితేత



**కంచికచర్ల డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** మండలం లోని కొత్తపేట గ్రామానికి చెందిన ముప్పాళ్ళ మరయదాసు 38 అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కృష్ణా నదిలో కాలుజారి పడి గల్లంతైన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం మరియదాసు పశువులు కాయటానికి వెళ్లి కృష్ణానది దాటుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారిపడి మునిగిపోయాడు. స్థానికుల అందించిన సమాచారం మేరకు పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీయించారు. మృతునికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.మృతుని కుటుంబంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పోలీసు వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ మార్చురికి తరలించారు.

# కృష్ణా జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు నేటి వరకు 116 దరఖాస్తులు

### జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ ఏర్పాటు

### జనవరి 6లోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జర్నలిస్టులకు సూచన

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు కృష్ణా జిల్లాలో 116 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే జనవరి 6వ తేదీతో గడువు ముగుస్తున్నందున జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ 2023 సం.లో అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని తెలిపారు.

జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డు పొందిన జర్నలిస్టుల వివరాలను, కనీసం 5 సంవత్సరాలు జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వారి కార్యాలయ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి ఇప్పటివరకు 116 మంది జర్నలిస్టుల జాబితాను జిల్లాకు అందించారు. తదుపరి వెరి ఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగ తిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికా రులు, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులు గా, డిపిఆర్ఓ కన్వీనర్ గా జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ ఏర్పాటయిం దని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం చిందని తెలిపారు. రెవెన్యూ శాఖ వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థా యిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్న లిస్టులు చెల్లించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అర్హులైన అక్రిడేటెడ్ జర్న లిస్టులందరూ వచ్చే జనవరి 6వ తేదీ లోగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలను అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టు పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



# దళితులపై జగన్‌మోహన్‌రెడ్డిది కపట ప్రేమ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమయం ఆసన్నమవ్వడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళితులపై లేని ప్రేమ ఉన్నట్లుగా చూపిస్తూ మరో సారి దళితులను మోసం చేసేందుకు సిద్ధం అయ్యారని ఆ పార్టీ నేతలు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణ మాట్లాడుతూ పలు సందర్భాలలో రాష్ట్రంలోని దళితులపై పెట్టిక అక్రమ కేసులను ఎత్తివేస్తున్నాను అంటూ రాష్ట్రముఖ్య మంత్రి చీకటి జి.ఒ ని తీసుకువచ్చి కేవలం వైసిపి సానుభూతి పరులకు మాత్రమే వర్తించేలా చేస్తున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే నా ఎస్.సి లు, నా ఎస్.టి లు అంటూ నిజంగా అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయకుండా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తూ తన స్వలాభం కోసం సొంత పార్టీ నేతలకు మాత్రమే న్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 26 జిల్లాలు ఉండగా కేవలం 5 జిల్లాల్లో మాత్రమే కేసులు ఎత్తివేయాలి అని నిర్ణయం తీసుకోవడం కేవలం దళితులపై నమోదు అయిన 19 కేసులు మాత్రమే ఎత్తివేయాలని ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో అధికార పార్టీ ఏర్పడిన అనంతరం సమస్యలపై ప్రశ్నించినందుకు ఎంతో మంది దళితులపై కేసులు నమోదు చేశారని, వారు నేటికి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని వారు మీకు దళితులుగా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చల్లపల్లి గ్రామ దళిత మహిళా సర్పంచ్‌పై అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో ప్రశ్నించినందుకు దళితులపై కేసులు పెట్టించినటువంటి ఘటనలు వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా దళితులపై కపట ప్రేమ నాటకాలు కట్టిపెట్టి దళితులందరికి సమన్యాయం చేసి దళితులపై అక్రమంగా బనాయించిన కేసులను వైసిపి నేతలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తమ రాజకీయాల కోసం దళితులను పావులుగా వాడుకోవద్దని దళితులను వేదింపులకు గురి చేసిన వైసిపి నేతలపై కేసు నమోదు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దిరిశం బాలకోటయ్య, నాగాయంలక మండల పార్టీ అధ్యక్షులు, తెలుగు యువత నాయకులు మేడికొండ విజయ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాన్యావర్ వివాహ కలెక్షన్ ఆవిష్కరణలో రామ్ చరణ్, శోభిత

**విజయవాడ, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ :** వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ తన వెడ్డింగ్ కలెక్షన్ లో భాగంగా బ్రాండ్ అంబాసిడర్ అయినటువంటి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ద్వారా ఈ అనుబంధాన్ని దక్షిణ భారతదేశంలో ఆవిష్కరించింది. వివాహ వేడుకల్లో వరుడు ధరించే వస్త్రాలు, ప్రతీ పండుగ సందర్భంగా పురుషులు ధరించే సంప్రదాయ వస్త్రాల విభాగంగా అగ్రగామిగా ఉన్న సంస్థ మాన్యావర్. తాజాగా వివాహ కలెక్షన్ లో భాగంగా పంచకచం వేష్టికి సంబంధించిన వస్త్రాలను దక్షిణ భారతదేశంలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ అద్భుతమైన ప్రారంభానికి గుర్తుగా, మాన్యావర్ #%TaiyaarHokarAiye బ్యానర్ పై ఒక ఆకర్షణీయమైన క్యాంపెయిన్ ఫిల్మ్‌ను ఆవిష్కరించింది. ఈ ఫిల్మ్‌లో బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్ తన వివాహ వేడుక కోసం పం చకచం ధరించి కన్పిస్తారు. ఇందులో ఆయనకు జోడీగా శోభిత దూళిపాళ్ల నటించింది. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడారు. ఆయన మాట్లా డుతూ... "నేను మనస్ఫూర్తిగా చెప్తున్నాను... వివాహం సందర్భంగా మనం ఉపయోగించే ప్రతీ వస్తువు దక్షిణ భారత వారసత్వం యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక వస్త్రాలు అయితే ప్రతీ పోగులో మన సనాతన ధర్మం యొక్క గొప్పదనాన్ని చాటిచెప్తాయి. నాకు మాన్యావర్తో చాలా అభిమానం ఉంది. అందుకే వారి క్యాంపెయిన్ లకు తరచుగా వస్తుంటాను. నేను వీటిగా ఆస్వాదిస్తున్నాను. ఇది నాకు ఆనందాన్ని ఇస్తుంది. ఇది మన ప్రతిష్టాత్మక మైన సంప్రదాయాలంకు, దాని వెనుక ఉన్న కళాత్మకతకు, దక్షిణ భారత వస్త్రధారణ యొక్క శాశ్వతమైన ఆకర్షణకు నివాళిగా ఉంటుంది అని అన్నారు ఆయన. ఈ సందర్భంగా వేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ మోదీ కొత్త లాంచ్ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ... "మాన్యావర్ యొక్క కలెక్షన్ లో పంచకచం, వేష్టిని ప్రవేశపెట్టడం అనేది శక్తివంతమైన దక్షిణ భారత మార్కెట్లోకి మా వ్యూహాత్మక విస్తరణను సూచిస్తుంది. ఈ ప్రాంతానికే చెందిన అద్భుతమన, గౌరవనీయమైన వ్యక్తి రామ్ చరణ్ తో ఈ సహకారం మరువలేనిది. ఆయన దక్షిణ భారతదేశం యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రామాణికంగా స్వీకరించాలనే మా నిబద్ధతకు నిదర్శనం. దక్షిణ భారతదేశానికి ప్రత్యేకమైన దుస్తులను అందించడం ద్వారా, రామ్ చరణ్ వంటి ప్రియమైన వ్యక్తితో భాగస్వామ్యం చేయడం ద్వారా, దక్షిణాదిలోని వినియోగదారులతో లోతైన బంధాన్ని ఏర్పరచుకోవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ వ్యూహాత్మక తరలింపు వారి ప్రత్యేక ప్రాధాన్యతలను తీర్చగలం. అంతేకాకుండా ఇది మా బ్రాండ్ యొక్క వైవిధ్యం, అంకితభావాన్ని బలపరుస్తుంది. దీనిద్వారా మా బ్రాండ్ మరింత వృద్ధిని సాధిస్తుందని మేము నమ్ముతున్నాము. తద్వారా దక్షిణ భారతదేశ మార్కెట్లో బలమైన సంబంధాలను పెంపొందించుకుంటాము. అదే విధంగా గౌరవించబడే బ్రాండ్గా మాన్యావర్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది." అని ఆయన అన్నారు.



# వైభవంగా ముక్కోటి ఏకాదశి





## వైష్ణావాలయాలకు పొటెత్తిన భక్తులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మార్గశిర ఏకాదశి సందర్భంగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు వైష్ణావాలయాలకు పొటెత్తారు. శని వారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పురాతన ప్రసిద్ధి చెందిన లక్ష్మీనా రాయణ స్వామి వారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు దివి నరసింహా మూర్తి, దివి సారంగపాణిల ఆద్వర్యంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం విశేషంగా అలంకరించి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం భక్తులకు ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు గోవింద నామ స్మరణం చేయగా ఆలయ పరిసర ప్రాంతాలు దద్దరి ల్లాయి. మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వేకనూరు లోని సంతాన వెంకటేశ్వరస్వామి వారి ఆలయాలలో స్వామి వార్లకు వేకువ జామున పూజలు అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో భక్తుల గోవింద నామ స్మరణంతో ఆలయాలు దద్దరిల్లా యి. గీతా మందిరంలోని గీతాచార్యులు వారు ఉత్తర ద్వార దర్శనం భక్తులకు ఇవ్వగా భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరి బాబు ఏర్పాట్లను పర్యవేక్షించి ప్రసాద వినియోగం చేశా రు. అనంతరం ప్రత్యేకంగా గరుడ వాహనంపై స్వామి వారిని అలంకరించి మేళతళాలతో గ్రామోత్సవం నిర్వహించగా గ్రామాలు పుల కించాయి. లక్ష్మీనా రాయణ స్వామి వారు ఆలయంలో వంశపారంపర్య ధర్మ కర్తలు పోతరాజు భాస్కరరావు దంపతులు, ఆలయ కార్యనిర్వాహణా ధికారి యార్లగడ్డ శ్రీనివా సరావులు భక్తులకు కావలసిన ఏర్పాట్లును పర్యవేక్షించారు. తీర్థప్రసాదాలను భక్తులకు అందచేశారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని టెంకాయిలు సమర్పించి మ్రొక్కుబడులు చెల్లించుకోవ డంతో దేవాలయాలతో పాటు గ్రామాలలో కూడా ఆధ్యాత్మిక శోభ వెల్లువి రిసింది. దివి రఘు, పాంచజన్య కుమార్ బి వేణుగోపాల్, అప్పలాచార్యులు తదితరులు పాల్గోని తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

### వైభవంగా సత్యదేవుని వ్రతాలు

లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్యదినాన్ని పురస్కరించుకుని శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను సామూహికంగా నిర్వహించారు.

కాశీభట్ల రాజశేఖర, దివి నరసింహామూర్తి పర్యవేక్షణలో వ్రతాలు జరగగా వంద మంది పైగా దంపతులు పాల్గోనగా ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఉచితంగా పూజా సామాగ్రిని భక్తు లకు, దంపతులకు అందించారు. ఈ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహ ణాధికారి వై శ్రీనివాసరారు పర్యవేక్షించారు.

## వైభవంగా శ్రీ చెన్నకేశ్వర స్వామి వారి ఉత్తర దర్శనం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ధనుర్మాసం ముక్కోటి ఏకా దశి పురస్కరించు కొని ఫతు ల్లాబాదలో గల స్వయంభుగా ఉన్నటువంటి శ్రీ ప్రపత్తి ఆంజనేయ స్వామి, శ్రీదేవి భూ దేవి సమేత శ్రీ చెన్నకేశ్వర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగరఅధ్యక్షులు గద్దం రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండేలా శుభాలు కలగాలని భగవం తుని కోరినట్టు గద్దం రాజు తెలిపారు. ఆలయ వంశపారపర్య పూజారులు అనంతరం ఊరేగిం పును పురవీధులలో నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు పాల్గొన్నారు.

## యువగళం నవశకం నభూతో న భవిష్యతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** యువగళం జనబలం ప్రజాగళం విజయోత్సవ సభ చూసి వైసీపీ ప్రభుత్వం వెన్నులో వణుకు మొదలైందని తాడేపల్లి కోట బీటలు వారిందని కొనకళ్ల నారాయణరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ఆఫీస్ లో కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో జనసేన తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి కలయికతో యువగళం పై విజయోత్సవ సభ జరిగినందున శనివారం పత్రిక సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ కృష్ణ, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి బండి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బచ్చుల బోస్, గోపు సత్యనారాయణ, ఏలియాస్ పాషా, లంకే శేషగిరి, కుంచె నాని, బత్తిన దాస్, గుమ్మడి విద్యాసాగర్, సలీమ్, కరెడ్ల సుశీల, పి.వి. ఫణి కుమార్, జనసేన నాయకులు గద్దం రాజు, భీమవరపు పరమేశ్వరరావు, బాడిగ శంకర్, యార్లగడ్డ సీతారామయ్య, ప్రవీణ్ చిల్లిముంత పాల్గొన్నారు.



## అయ్యప్పలు భవానీలు శివ స్వాములకు కొల్లూరి వారి సద్ది

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పెడన పట్టణ శ్రీ వాసవి క్షేత్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల పూజలు పురస్క రించుకొని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి), కొల్లూరి వారి అన్నదమ్ములు, ఆడపడుచులు వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 18 రకముల ద్రవ్యములతో అభిషేకములు, పడిపూజ, భజన కార్యక్రమాలు శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభ వంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన భక్తి పాటల భజన కార్య క్రమంలో పాటలు పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొ ల్లూరి చిన్నా నేతృత్వంలో నిర్వహించిన అన్న సమారాధన (సద్ది) కార్యక్రమం లో స్వాములు, భక్తులు 400 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు కొల్లూరి వారి అన్నదమ్ములు ఆడపడుచులు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షులు కొత్త ఫణిభూషణ రావు పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యని ర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్, ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ గుప్త, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ప్రధాన కార్యదర్శి కేటీ మురళి కృష్ణ, కార్యదర్శి జవాజి నాగు, విస్సంశెట్టి రాఘవ, సమయమంత్రి కుమార్ ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి చంటి కార్యవర్గ సభ్యులు పాదర్తి కోటేశ్వరరావు, వేముల రమేష్, జల్లూరి సత్యనారాయణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద అధ్యక్షులు తమన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, వాసవి సేవాదళ్, కృష్ణాజిల్లా వైస్ చైర్మన్ చిలకల బాలాజీ, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## నారాయణ ఇ టెక్నో స్కూల్‌లో రామానుజన్ జయంతి



**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేట నారాయణ ఇ టెక్నో స్కూల్లో రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత దినోత్సవంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రామానుజన్ చిత్ర పటాన్ని రంగులతో వేశారు. పలు గణిత శాస్త్ర ప్రదర్శనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ రామానుజన్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా, మన దేశంలో గణిత శాస్త్ర అధ్యయనానికి అదనపు ప్రోత్సాహాన్ని అందించడంలో ఈ చర్యలు సహాయపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రోజా రాణి, డీన్ టి. వెంకట నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మెటీరియల్‌ని సద్వినియోగం చేసుకోవాలి




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జగనన్న స్ఫూర్తి మెటీరియల్‌ను సద్విని యోగం చేసుకోవాలని గంగినేని పాలెం ఎంపీటీసీ సభ్యుడు పిల్లి ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక అందించిన జగనన్న స్ఫూర్తి మెటీరియల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణల వ్వాలన్నారు. ఆయన వెంట వార్డు సభ్యుడు వెంకట్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జివి రామకృష్ణ ఉపాధ్యాయులు నాగ రాజు అమీర్ భాష వెంకటేశ్వరావు జాన్ బాషా సునీత లత రేఖ పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## పజ్జూరు కుటుంబ సభ్యులకు దేవినేని ఉమా పరామర్శ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇటీవల మృతి చెందిన పజ్జూరు నాగభూషణం కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి జి.కొండూరులోని వారి స్వగృహానికి వెళ్ళిన దేవినేని ఉమా వారి కుమారులు పజ్జూరు వెంకటేశ్వరావు, పజ్జూరు శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జయ సిద్ధార్థ హై స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని జయ సిద్దార్థ హై స్కూల్ నందు ఈరోజు ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. పిల్లలకు జీసస్, మేరీ మాత, క్రిస్మస్ తాత శాంటా, వేషధారణలు వేయించినారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా యొక్క వేడుకలను జరుపుకున్నారు. స్కూల్ ప్రిన్సిపల్ పి విజయలక్ష్మి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం గురించి పశువుల పాకలో జన్మించినటువంటి ఏసుక్రీస్తును గొర్రెల కాపరులు చూచుట ఏసుక్రీస్తు జన్మదినం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను సోదర సోదరీమణులు ఏ విధంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం విజయవాడలో జరిగిన అమరావతి బాలోత్సవం లో కార్యక్రమంలో పి ఆఫీయ అంజూమ్ బెస్ట్ ఫ్రం వేస్ట్ విభాగంలో ప్రశంసా పత్రం అందుకుంది. జయ సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కరస్పాండెంట్ పి రామ్మోహన్ అభినందించారు.

# వినియోగదారులూ మేలుకోండి మీ హక్కులు తెలుసుకోండి




## జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వినియోగదారులు తమ హక్కుల గురించి, వాటి పరిరక్షణ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 24 తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని, శనివారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో ప్రత్యేక కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు మేలుకోవాలని, వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలంటూ పిలుపునిచ్చారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. వినియోగదారుల హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నగరంలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు Consumer protection in the era of e-commerce and digital trade అంశంలో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు తెలుగు ఇంగ్లీషు మాధ్యమాలలో నిర్వహించి, విజేతలకు జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాలతో పాటు ప్రథమ బహుమతిగా రూ.1500ల, ద్వితీయ బహుమతి రూ.1000ల, తృతీయ బహుమతి రూ.750ల నగదు బహుమతులను అందజేశారు. తూనికల కొలతల శాఖ సహాయ నియంత్రణ అధికారి రాజేంద్ర ప్రతి వస్తువు ఎమ్మార్పీ కంటే అధికంగా అమ్మ రాదని, తూనికల కొలతలలో మోసాలు వివరిస్తూ, వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1967 ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రవాణా శాఖ అధికారి సాధిక్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థి దశ నుండి అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల సంఘాల ప్రతినిధులు సైకం భాస్కరరావు, బాజీ ఆన్లైన్లో జరిగే మోసాల గురించి వివరించారు. తొలుత డిఎస్ఓ పార్వతి వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు గురించి వివరించారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించిన ఎంపీపీ జ్యోత్స్న





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సయ్యద్ ఫర్హీం, కె వి ఎస్ నారాయణ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, రవి సీనియర్ సహాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం గౌరవ ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం ప్రాంగణం పరిశీలించారు. అలాగే రోగులకు అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు., జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మొదటి విడత కార్యక్రమాన్ని సమీక్షించి జనవరిలో జరుగు రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి కొన్ని సూచనలు సలహాలను వైద్యాధికారులకు, సిబ్బందికి అందజేశారు. జగనన్న ఆరోగ్యశ్రీ కార్డులను ఏ విధమైన ఆలస్యం లేకుండా



పంపిణీ చేయాలని అదే విధంగా ఐదు లక్షల పరిమితిని 25 లక్షల వరకు పెంచి లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న జగనన్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, ఈ కార్యక్రమాల్లో ఆశాలు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అనేక ఆరోగ్య కార్యక్రమాలు వారు సమీక్షించారు. సూచనలు సలహాలు సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఆసుపత్రి సిబ్బందికి ఏ అవసరం ఉన్న తమకు తెలియజేయాలి అని ఎంపీపీ గారు వైద్య సిబ్బందికి సూచించారు.



## 24 వ వారం కొనసాగిన అన్నదానం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో 24 వ వారం అన్నదానం కొనసాగింది. ఆంధ్రా అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్రబృందం ఆధ్వర్యంలో వంతెన సెంటర్‌లో గల కోనసీమ కొబ్బరి అన్నం ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 24 వ వారం పూర్తి అయ్యింది. కీర్తి శేషులు బొప్పన సాయి రామ్ 30వ జయంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యుల సహకారంతో 300 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాణు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గాజుల శంకరరావు, అప్పికట్ల తారకరామ్, తోట ఆంజనేయులు, బొప్పన బ్రదర్స్ లతో పాటు పలువురు జనసైనికులు వారి సేవలందించారు.

# రైతులను ఆదుకోవాలని బీజేపీ నిరసన

**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** ప్రస్తుతం తుపాన్ కారణంగా అయోమయంలో ఉన్న రాష్ట్ర రైతు లపై ప్రభుత్వం చూపుతున్న ఉదాసీన వైఖరిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నందిగామ మార్కెట్ యార్డ్ లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ కి వినతి పత్రం అందజేశారు.ప్రస్తుతం మార్కెట్ యార్డ్ లో ఎలాంటి పత్తి నైనా తేమ శాతం తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి,అనేక మార్కెట్ యార్డ్ లలో రైతుల వద్ద నుండి కేవలం ట్రక్, ఆటో లు మాత్రమే అనుమతించాలి అని కిసాన్ మోర్చా అధ్యక్షుడు, కొత్తా సాంబశివరావు అన్నారు. మార్కెట్ యార్డ్ కొనుగోళ్లలో సరైన ధరను చూపించే విధంగా బోర్డు లను ఏర్పాటు చేయాలి, దానితో పాటు కేంద్రం నిర్దేశించిన విధంగా రైతుల వద్దనుండి వశ్చే అన్ని రకాల పత్తిని కొనుగోలు చేయాలి అని బిజెపి సీనియర్ నాయకులు కేదార్నాథ్ శర్మ అన్నారు.మార్కెట్ నడుస్తుంది, ఎప్పుడు సెలవు రోజూ అనే విషయం సరైన విధంగా రైతులకు తెలియాచేయాలి. ఇప్పటికీ రాష్ట్రంలో ఏర్పడిన పరిణామాల కారణంగా రైతులు కోలుకోలేని పరిస్థితి లో ఉన్నారు, వారు పండించిన ధాన్యం లేక ఇతర



పంటలు ఏవిధమైన షరతులు లేకుండా మార్కెట్ యార్డ్ ద్వారా కొనుగోలు జరిగేలా చూడాలి అని నియోజకవర్గ ఆద్యక్షులు సీతారామయ్య అన్నారు. రాష్ట్రంలో వర్షాభావం వలన కరువు తాండవిస్తుంటే ప్రభుత్వం 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుంటుంది.తుపాన్ కారణంగా కేంద్రం పంపిన టీమ్ రాష్ట్రానికి వశ్చేవరకు నిద్రపోతున్న ప్రభుత్వం ఇప్పుడు పంట నష్టం దానిలో కొలతలు పెట్టి రైతులను నష్ట పరచడం సహించరాని విషయం, వరి పంట నష్టం అంచనా విషయంలో అదే విధంగా పత్తి కొనుగోళ్ల లోనూ ఏవిధమైన అలసత్వం వహించకుండ ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలి అని రాష్ట్ర కిసాన్ మోర్చ సుబ్బయ్య అన్నారు.

## 323వ నేత్రదాన సేకరణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక ఫోర్ట్ రోడ్ కోట వారి తుళ్లు సెంటర్ వాస్తవ్యులు కొల్లిపర రామ్మోహన్ రావు 73 సం హృద్రోగమ్ తో ఆకస్మాత్తుగా కొద్ది పాటి అస్వస్థతకు గురై విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు.త మృతుడి అన్న గుండు వెంకట రామారావు తన తమ్ముడి మరణ వార్తను వైస్ మెన్ ఇంటర్ నేషనల్ రీజినల్ డైరెక్టర్ డా ఉడత్తు శ్రీనివాస రావుకి తెలిపి నేత్రములు స్వీకరించవలసిందిగా కోరారు. డా ఉడత్తు నేత్రములు సేకరించి హైదరాబాద్ లోని వాసన్ అయి కేర్ అండ్ ఐ బ్యాంక్‌కి తరలించారు. నేత్రసేకరణలో తేజ సహాయమందించారు. కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి అభినందించారు. డా. ఉడత్తు మాట్లాడుతూ ఇది 323వ నేత్రదానమని కార్నియాలు అమర్చుట ద్వారా 646అంధులకు చూపు ప్రసాదించడం జరిగిందన్నారు. బ్యాంకు చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లోగడ మృతుడి భార్య నేత్రలను కూడా దానం చేసారని అన్ని దానలలోకి నేత్ర దానం మిన్న అని చెప్పారు. నేత్రదానం చేయగోరువారు సెల్ 9299130236 సంప్రదించాలని తెలియచేసారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికి అందాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శనివారం కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందచేయాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన యాత్ర దేశ వ్యాప్తంగా అన్నీ రాష్ట్రాల్లో ప్రారంభం కాగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల ప్రజాభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం అవనిగడ్డ మండల పరిధిలోని వేకనూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో అవగాహన నిర్వహించారు. కేంద్ర పథకాలు అయిన ఆయుష్మాన్ భారత్, ఉచిత రేషన్, ప్రధాన మంత్రి ఆవాశయోజన, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన వంటి పి.ఎం.ఎ.ఎ.ఐ లాంటి మొత్తం 17 రకాల పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్గించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తుంగల మురళి, తుంగల వెంకటగిరి, గరికిపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావులు పాల్గొని ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు, ఉచిత ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు.

## 11 వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరసనలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు శనివారం 11 వరోజుకు చేరాయి. ఈ దీక్షలకు తెలుగుదేశం పార్టీ నేతలు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం మోసం చేస్తూ, మోసపూరితమైన జీఓ లను విడుదల చేస్తూ అంగన్‌వాడీలు కనీసం బ్రతకడానికి కావలసిన వేతనాలను కూడా అమలు చేయడం లేదని అంగన్‌వాడీలకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26 వేల రూపాయల జీతంతో పాటు వారి సౌకర్యాలు వారికి అమలు చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ యూనియన్ ఆద్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలలో యూనియన్ మహిళా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి బ్రతకడానికి వేతనాలు చెల్లించమని అడుగుతున్నా రిటైర్డ్‌మెంట్ అయిన తరువాత తమనకు రావలసిన ప్రయోజనాలను ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రమాద బీమా, గ్రాడ్యూవిడీ అమలు చేయాలని తదితర డిమాండ్ లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత 10 రోజుల నుండి నిరసనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని మా సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు టిడిపి నేతలు, జిల్లా ఎస్.సి సెల్ నేతలు ఎం. ఆదినారాయణరావు, మేడికొండ విజయ్, జిల్లా ఆర్యవైశ్య నాయకులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు లతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.